# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

# మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్యవాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 25 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 10/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYA VANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం!!

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్టు బాక్సు - 30, కాకినాడ - 533 001

ఎడిటర్ : | మేనేజింగ్ ఎడిటర్ :
. సి. ఛోట్ | జాషువా గూటం

ంచిక 5 డిశంబరు 1985 సంపుటి 6


## సంపాదకీయము

### క్రీస్తు లేని వారు

### *(Without Christ)*

పౌలు ఎఫెసులోని క్రైస్తవులకిట్లు వ్రాసాడు: "కాబట్టి మునుపు రీర విషయములో అన్యజనులై యుండి, శరీరమందు చేతితో చేయ డిన సున్నతిగలవారు అనబడినవారి చేత సున్నతిలేని వారనబడిన ారు, ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహ పౌరులు కాక, పరదేశు ను, వాగ్దాన నిబంధనలేని పరజనులును, నిరీక్షణ లేనివారును, లోక ందు దేవుడు లేనివారునై యుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని ూరు జ్ఞాపకము చేసికొనుడి. అయినను మునుపు దూరస్థులైన మీరు ప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తురక్తమువలన సమీపస్థులై యున్నారు. యన మన సమాధానమై యుండి మీకును మాకును ఉండిన ద్వేష మును, అనగా విధి రూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును, తన రీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను కము చేసెను. ఇట్లు సంధి చేయుచు ఈ యిద్దరిని తనయందు ఒక్క

నూతన పురుషునిగా సృష్టించి తన సిలువవలన ఆ ద్వేషమును సంహ రించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమా ధానపరచవలెనని యీలాగు చేసెను. గనుక ఆయనయే మనకు సమా ధాన కారకుడై యున్నాడు. మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగి యున్నాము. కాబట్టి మీరికమీదట పరజనులును పరదేశులునై యుండక పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటి వారునై యున్నారు. క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడి యున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చ బడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందు చున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మమూలముగా దేవునికి నివాస స్థలమైయుండుటకు కట్టబడుచున్నారు" (ఎఫెసీ 2:11-22).

పైన చెప్పబడిన లేఖన భాగములో అనేక సంగతులు చెప్ప బడ్డాయి. గాని పూర్వము ఎఫెసులోని వారు అన్య జనులై నందున వారిని యూదులు సున్నతి లేనివారుగను, పర దేశులుగను వాగ్దాన నిబంధనకు పరజనులుగను, నిరీక్షణలేనివారుగను, దేవుడు క్రీస్తు లేనివారుగను ఎట్లు చూచారో పౌలు దానిని గూర్చి చెప్పుచున్నాడు.

తరువాత క్రీస్తు ద్వారా, ఆయన రక్తము ద్వారా వారు రక్షించబడ్డారు. యూదులు, అన్యులు క్రీస్తు నందు ఇప్పుడు ఏకమై యున్నారు, వారు దేవునితో సమాధానపరచబడి యున్నారు, వారు దేవుని కుటుంబ సభ్యులై యున్నారు, అనగా ప్రభువు సంఘస్థులై యున్నారని పౌలు చూపించుచున్నాడు.

అయితే ఇదంతా ఎట్లు సాధ్యమయ్యింది? అతడు క్రీస్తును ఆయన రక్తాన్ని చూపించి యూదులకు అన్యజనులకు మధ్యనున్న గోడ

ఎట్లు పడగొట్టబడిందో తెలియ జేసాడు. వారిమధ్య నున్న ద్వేషమును అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును ఆయన సిలువ వలన సంహరించి ఎత్తివేసెనని అతడు తెలియ జేసాడు.

ఎఫెసీయులు దానినంతటినుండి విడుదల పొందిన తరువాత వారు తమ పూర్వస్థితికి తిరిగి వెళ్ళాలనుకొందురా? కానేకాదు, అట్లయినప్పుడు వారు మరల ఈ లోకంలో క్రీస్తును, దేవునిని లేనివారుగ యుందురు, అంటే వారు నశించి యుందురు.

మిత్రులారా, క్రీస్తు ధర్మశాస్త్రమును నెరవేర్చి దానిని ఎత్తివేయుటకు ఈ లోకమునకు వచ్చాడు (మత్త 5:17,18; లూకా 24:44) ఆయన ఆ పనిని పూర్తిచేసి ఈ లోకానికి ఒక క్రొత్త ధర్మశాస్త్రమును, లేక నిబంధనను యిచ్చాడు (హెబ్రీ 10:8-10; మత్త 26:28). అట్లయినప్పుడు ధర్మశాస్త్రమునకు, బానిసత్వానికి, దేవుడు క్రీస్తులేని స్థితికి ఎవడు వెళ్లగోర్తాడు? అది అట్లుండగా కొందరు ధర్మశాస్త్రమునకు మనం బద్ధులమై యున్నామని ఇంకా బోధించుచున్నారు. క్రీస్తు ఈ లోకానికి వచ్చిన ప్రయోజనాన్నంతటిని వారు ఎక్కడో తప్పించేసారు. కాని ధర్మశాస్త్రము వారిని రక్షించలేదు, మరియు వారు ధర్మశాస్త్రానికి బద్ధులై యున్నంతకాలము క్రీస్తు వారిని రక్షించలేడు.

మనకొక ధర్మశాస్త్రము, ఆజ్ఞలు కూడ యున్నవి. గాని అది క్రీస్తు ధర్మశాస్త్రము. దేవుని ఆజ్ఞలు ఆ ధర్మశాస్త్రములో ఉంచబడి యున్నవి. గనుక యాకోబు ఇట్లు చెప్పాడు: "అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలుకడగా ఉండు వాడెవడో వాడు విని మరచువాడు కాక క్రియను చేయువాడై యుండి తన క్రియలో ధన్యుడగును" (యాకోబు 1:25). యాకోబు క్రీస్తు యొక్క ధర్మశాస్త్రము స్వాతంత్ర్యమునిచ్చు నియమమనుచున్నాడు; ఏలయనగా దానినవలంబించువారు పాపపు బానిసత్వమునుండి విడుదల చేయబడి క్రీస్తునందలి నిరీక్షణను కలిగియున్నారు.

నీవెవరిని వెంబడించుచున్నావు? మోషేనా? క్రీస్తునా? నీవే నియమాన్ని పాటించుచున్నావు? దీనిలోయున్న భేదమేమిటని నీవను కోవచ్చును. దీనిలో బోలెడంత భేదమున్నది. నశించుట రక్షింప బడుటలో యున్నంత భేదమున్నది, క్రీస్తు లేకపోవుట, క్రీస్తుతో యుండుటలో యున్నంత భేదమున్నది. నిరీక్షణ లేకపోవుట, నిరీక్షణ కలిగియుండుటలో యున్నంత భేదమున్నది.

మన విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన క్రీస్తువైపు నీవు చూడాలని హెచ్చరించు చున్నాను (హెబ్రీ 12:1,2). మరల హెబ్రీ పత్రిక లేఖకుడిట్లను చున్నాడు: "ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను. మరియు ... తనకు విధేయులైన వారికందరికిని నిత్యరక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5:8-10). చివరగా, "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను; కృపయు సత్యమును యేసుక్రీస్తుద్వారా కలిగెను" అని మనం చదువగలము (యోహాను 1:17). ఏ ధర్మశాస్త్రము ఇప్పుడు అమలులోయున్నదో, మనరక్షకుడు మోషేయో లేక క్రీస్తో తెలిసికొనడం కష్టంకాదు. గనుక మీరు క్రీస్తును, ఆయన చట్టాన్ని గైకొనాలని హెచ్చరించుచున్నాము. యోహాను ఇట్లు వ్రాసాడు: "జీవవృక్షమునకు హక్కుగలవారై గుమ్మములగుండ ఆ పట్టణములోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు" (ప్రకటన 22:14).

★

నేనేల క్రీస్తు సంఘసభ్యుడనైతిని–6

## నిర్మాణములో అది లేఖనార్ధమైనది

## *(It is Scriptural in Organisation)*

### I పాదిరి పద్ధతి

డినామినేషన్లు పాదిరి పద్ధతివలన పాలింపబడుచున్నవి. వారు సంఘ శిరస్సును నిర్లక్ష్యముచేసి స్వీయపాలన హక్కును తా

వహించుకొన్నారు. క్రీస్తుకు సర్వాధికారమున్నదని వారు నోటితో ఒప్పుకొంటారు గాని వారి హృదయము దానికి దూరముగనుండి, డినామినేషనల్ పద్ధతి ప్రకారమున్న పాలన పద్ధతిపై యున్నది. అందు వలన మనము సినడ్లు, ప్రెస్బిటెరీలు, కౌన్సిళ్లు, కాన్ఫరెన్సులు, జనరల్ అసెంబ్లీలు మొదలగువాటిని గూర్చి తరచు వింటాము. ఈ ప్రతినిధి వర్గములలో అనేక పాదిరి పద్ధతులకు నియమాలను, చట్టాలను మానవులు ఏర్పరుస్తారు.

2. చట్టము లేర్పరచు ఈ అధికారము ఆత్మావేశహీనులైన మానవుల కెన్నడు ఇయ్యబడలేదు. ప్రభురాత్రి భోజనము సంవత్సరానికి ఎన్నిసార్లు గైకొనాలో యను దానిని గూర్చి బాప్తిస్మపు క్రియను మార్చడానికి, రక్షణ పొందడానికి బాప్తిస్మమక్కర లేదనడానికి, లేదా దైవిక నియమంలో యున్న దేనినైనా మార్చడానికి ఏ మానవుల గుంపుకు బైబిలు అధికారమియ్యలేదు. సంఘ ప్రభుత్వాన్ని మార్చడానికి లేదా అపొస్తలులు ఇచ్చిన చట్టములను మార్చడానికి ఏ మానవుడైనా అధికారము వహిస్తే అతడు సర్వాధికారియు సంఘ శిరస్సయిన క్రీస్తుపై తిరుగుబాటు చేసినవాడగును. క్రీస్తు చిత్తమే చట్టము. దానిపై తిరుగుబాటు రాజద్రోహమే.

3. మార్పులు చేయుటవలన కలిగిన ఫలితం క్రీస్తు యొక్క సర్వాధికార నిరాకరణ. ఒక మార్పు రెండో మార్పుకు దారితీసింది. చివరిగా మతసంబంధమైన గుంపులపై మానవులు శిరస్సుగా తయారయ్యారు. నిర్మాణములో కలిగిన మార్పు చట్టములలో మార్పునకు దారి తీయును; చట్టములలో సంభవించిన ఈ మార్పు క్రీస్తును రాజుగా సింహాసనమునుండి తప్పించి, రాజ్యము చేయడానికి పాలించడానికి మానవాధికారాన్ని ఆవిష్కరించును.

## II ఏక రాజాధిపత్యము

1. క్రీస్తు సంఘము ఏకచక్రాధిపత్యమైనది. ఆయనే సర్వో

న్నతుడైన శిరస్సు. "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నింటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియై యుండి, మృతులలోనుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" (కొల 1:18). పౌలు చెప్పినదానిని మరల వినుము: "మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తము పైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీ 1:22,23). యేసు రూపాంతరము పొందినప్పుడు దేవుడిట్లు చెప్పాడు: "ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించు చున్నాను, ఈయన మాట వినుడి" (మత్త 17:5). క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున ఆశీనుడు కాకముందు, "పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఈయబడి యున్నది" యని చెప్పాడు (మత్త 28:18). క్రీస్తుకు సర్వాధికారమున్నది గనుక మానవునికి యేమీ లేదు. అంతము వచ్చేవరకు క్రీస్తు సమస్తాధిపత్యాన్ని, బలాన్ని కొట్టివేయుడు (1 కొరింథీ 15:24).

2. పరిశుద్ధాత్మని పంపెదనని క్రీస్తు అపొస్తలులకు వాగ్దానము చేశాడు. ఆయన సమస్తాన్ని వారికి బోధించి యేసు వారికి చెప్పిన సంగతులన్నిటిని వారికి జ్ఞాపకము చేయును (యోహాను 14:26). పరిశుద్ధాత్ముడు క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చును. అపొస్తలులును సాక్ష్యమియ్యవలెను (యోహాను 15:26,27). అపొస్తలుల సాక్ష్యము, బోధ పరలోకానుమతి బడసి యుండును; ఏలయనగా "భూమి మీద మీరు వేటిని బంధింతురో, అవి పరలోకమందును బంధింపబడును; భూమి మీద మీరు వేటిని విప్పుదురో అవి పరలోకమందును విప్పబడును" (మత్తయి 18:18). అపొస్తలులకు తప్ప మరెవరికిని క్రీస్తు అధికారాన్ని ఇయ్యలేదు. అపొస్తలుల తరువాత వచ్చిన మానవులు తమ కౌన్సిళ్ళలోను, సినడ్లలోను, కన్వెన్షన్లలోను ఈ అధికారం

తమకు తామే వహించుకొనడం సింహాసనంమీద నున్న రాజును సిగ్గు పరచుటయే తప్ప ఇంకొకటి కాదు.

## III సంఘ స్వాతంత్ర్యము

సంఘ స్వాతంత్ర్యాన్ని గూర్చి చెప్పునప్పుడు, మనము స్థానిక సంఘ స్వాతంత్ర్యమును (**autonomy of the local congregation**) గూర్చి మాట్లాడుచున్నాము. స్వాతంత్ర్యము అనగా స్వయం పాలనాధికారము, స్వరాజ్యము, స్వతంత్రశరీరము అని నిర్వచింపబడినది. మొదటి శతాబ్దములో ప్రతి స్థానిక సంఘము అట్లుండెను. ప్రతి స్థానిక సంఘము మిగిలిన స్థానిక సంఘములతో స్వతంత్రత కలిగియుండెను. ఒక సంఘముపై మరొకటి కూ్రరప్రభుత్వము చేయలేదు. రోమాలోయున్న సంఘముగాని, యెరూషలేములోయున్న సంఘముగాని మరొకచోటయున్న సంఘాలపై ఏవిధమైన అధికారము కలిగి యుండలేదు. సంఘమునకు వెలుపల యున్నవారు సంఘములోపల చెలాయించే అధికారము యేమీలేదు. ఒక స్థానిక సంఘములో యున్న పెద్దలు పరిచారకులు మరొక సంఘములోయున్న పెద్దలు పరిచారకులపై నిరంకుశ పాలనగాని మరేవిధమైన పాలనగాని చేసే అధికారము కలిగియుండలేదు. ప్రతి స్థానిక సంఘము క్రీస్తు బోధలోను, అపొస్తలుల బోధలోను స్వయంపాలనకొరకు, స్వయంకృషికొరకు, స్వకీయ పనులకొరకు స్వతంత్రత కలిగియున్నది. స్థానిక సంఘముకంటె ఘనమైన లేక సంకుచితమైన సంఘ పాలన పద్ధతి లేదు. స్థానిక సంఘములన్నిటికి ఒకే శిరస్సు, పునాది, కృషి యుండెను; వారు ఒకే సువార్తను బోధించారు, ఒకే శరీరమయ్యారు. గాని ప్రతి స్థానిక సంఘము దాని పనిని నిర్వహించుటకు స్వతంత్రత కలిగియుండెను!

2. "ఆయన సంఘములకట్టి యేర్పాటు చేయుటలో దేవుని జ్ఞానము కనబడుచున్నది. సిద్ధాంతములోను, ఆచారములోను ఒకటి పాడైపోతే మిగిలిన సంఘములు అట్లు పాడైపోవునవుసరము లేదు;

పాడైపోవు. ఒకదానిలో కలహములేర్పడితే మిగిలినవాటికవి పాకవు. ఒకటి నాశనమైపోతే మిగతావి దానిలో ఈడ్వబడవు. కిటికీ తలుపులో ఒక పెద్ద అద్దముంటే దానిలో కలిగిన పగులు అద్దమంతటికీ హాని కల్గించును; అయితే కిటికీలో చిన్న చిన్న అద్దమ్ముక్కలుంటే ఏదో ఒక దానిలో కలిగిన పగులు అంతటికీ హానిచేయదు. స్థానికసంఘముల స్వాతంత్ర్యము ప్రతి ఒక్కదాని పరిరక్షణమై యున్నది" (H. Leo Boles, Gospel Advocate Feb. 15, 1940).

3. అయితే ఈ సూక్ష్మ నిర్మాణము అనేకులను అసంతృప్తి పరచినది. గనుక పాదిరి సంబంధమైన ప్రభుత్వము నెలకొల్పు నిమిత్తము వారు మార్పులు చేసారు. సంఘపాలన పద్ధతిలో తెచ్చిన మార్పు సత్యమునుండి వైదొలగిన మొదటి గొప్పమార్పు అని చరిత్ర చెప్పుచున్నది.

## IV పెద్దలు

1. ప్రతి సంఘములోను పెద్దలను నియమించవలెనని పరిశుద్ధాత్ముడు బోధించాడు (తీతు 1:5). ఈ పెద్దలనే బిషప్పులని, ఓవర్సీర్లని, పాస్టర్లని బైబిలు పిలుచుచున్నది. అపొ. కా. 20:17 లో పౌలు 'సంఘపు పెద్దలను పిలిపించెను' అని చదువగలము. వారినే పౌలు అధ్యక్షులని (Bishops or Overseers) పిలిచాడు (అపొ.కా. 20:28). ఈ పని చేయువారు కాపరులు (Pastors) అని పిలువబడ్డారు (ఎఫెసీ 4:11). గనుక ప్రతి సంఘములోను పెద్దల లేక అధ్యక్షుల బహుత్వముండాలి గాని ఒకే అధ్యక్షుని క్రింద అనేక సంఘములుండుట కాదు. పాదిరి పద్ధతిలో మానవులు ఈ దైవిక ఏర్పాటును పూర్తిగా తారుమారు చేసి ఒకే బిషప్పు (అధ్యక్షుని) క్రింద అనేక సంఘములుంచారు.

2. అధ్యక్షుల పని: 1) "యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగ యుండాలి"; 2) సంఘముల

కాయాలి (అపొ.కా. 20:28). 3) బలహీనులను సంరక్షింపవలెను (అపొ.కా. 20:35). 4) హితబోధవిషయమై జనులను హెచ్చరించాలి; 5) ఎదురాడువారిని ఖండించాలి (తీతు 1:9); 6) అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధి చెప్పాలి; 7) ధైర్యము చెడినవారిని ధైర్యపరచాలి; 8) అందరియెడల దీర్ఘశాంతము కలిగియుండాలి (1 థెస్స 5:14); 9) "బలిమిచేతకాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోను తమ మధ్యనున్న దేవునిమందను పైవిచారణ చేయుచు దానిని కాయాలి"; 10) మందకు మాదిరులుగా యుండాలి (1 పేతురు 5:2, 3); 11) రోగులను దర్శించాలి (యాకోబు 5:14); 12) లెక్క ఒప్పచెప్ప వలసిన వారివలె ఆత్మలను కాయాలి (హెబ్రీ 13:17). పైన చెప్పబడిన ఈ విధులన్నియు ప్రభువే నియమించాడు. ఈ పని జరుగనప్పుడు స్థానిక సంఘము దెబ్బ తింటాది. క్రీస్తు చట్టాన్ని మార్చడానికి గాని రద్దు చేయడానికి గాని పెద్దలకు దైవాధికారమీయబడియున్నదనే భావము లేశమైనను బైబిలులో లేదు. క్రీస్తు చట్టాన్ని అమలుపర్చే అధికారము వారికున్నది గాని, వారికప్పగింపబడిన వారిపై చట్టాలు తయారుచేయుటకు అధికారము లేదు. పైనచెప్పబడిన విధులను నిర్వర్తించే పెద్దలు కలిగిన స్థానిక సంఘము ధన్యమైనది.

3. అధ్యక్షుని అర్హతలు ఈ విధముగా యున్నవి: అధ్యక్షుడగువాడు 1) నిందారహితుడును 2) ఏకపత్నీ పురుషుడును 3) మితానుభవుడును 4) స్వస్థబుద్ధి గలవాడును 5) మర్యాదస్థుడును 6) అతిధిప్రియుడును 7) బోధింపతగినవాడునై యుండి 8) మద్యపానికాకూడదు 9) కొట్టువాడు కాకూడదు 10) సాత్వికుడు 11) జగడమాడనివాడు 12) ధనాపేక్ష లేనివాడు 13) సంపూర్ణ మాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు తన యింటివారిని బాగుగా ఏలువాడై యుండాలి. ఎవడైనా తన యింటివారిని ఏలనేరకపోయిన యెడల అతడు దేవుని

సంఘము నేలాగు పాలించును? 14) అతడు గర్వాంధుడై అపవాది కలిగిన శిక్షావిధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండ కూడదు 15) మరియు అతడు సంఘమునకు వెలుపటి వారిచేత మంచి సాక్ష్యము పొందినవాడై యుండ వలెను (1 తిమోతి 3:2-7); 16) విశ్వాసులైన పిల్లలు గలవాడై యుండాలి 17) స్వేచ్ఛాపరుడు కాకూడదు 18) ముక్కోపి కాకూడదు 19) సజ్జనప్రియుడు 20) నీతిమంతుడు 21) పవిత్రుడు 22) ఆశానిగ్రహము గలవాడై 23) ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొను వాడునై యుండవలెను (తీతు 1:6-9).

4) స్థానిక సంఘము ఇట్లు ఆజ్ఞాపింపబడినది: 1) మీలో ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పై వారై యుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్నన చేయాలి; 2) వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచాలి (1 థెస్స 5:12, 13); 3) బాగుగా పాలన చేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాస పడువారిని రెట్టింపు సన్మానమునకు పాత్రులని ఎంచాలి (1 తిమో 5:17); 4) మీ పైనాయకుల మాటవిని వారికి లోబడుడి (హెబ్రీ 13:17); 5) ఇద్దరు ముగ్గురు సాక్ష్యులుంటేనే గాని పెద్ద మీద దోషారోపణ నంగీకరింప కూడదు (1 తిమో 5:19). పెద్దల యెడల సంఘము ఎట్లు బాధ్యతాయుక్తముగా ప్రవర్తించాలో అట్లే సంఘము యెడల పెద్దలు తమ విధులను యుక్తముగా నిర్వర్తించుట అత్యావసరము.

## V పరిచారకులు

1. పెద్దలయొక్క విధులున్నట్లు పరిచారకుల విధులు అంత స్పష్టముగా లేవు గాని వారు నిశ్చయంగా సహాయం చేయువారు, పరిచర్య చేయువారు. అపొ.కా. 6:1-6లో ఏడుగురు మనుష్యులు బల్లల యొద్ద పరిచర్య చేయుటకు నియమింప బడినట్లు మనం చదువగలము

వీరు 'పరిచారకులని' బైబిలులో పరిగణింపబడలేదు గాని ఆదిమభాషను బట్టి వారు పరిచారకుల, సేవకుల పనిని చేసినట్లు చూడగలము. పరిచారకులు అను మాటకు సేవకులు అని యర్థము. గనుక పెద్దలు ఏలువారు లేక పై విచారణ చేయువారు, పరిచారకులు సేవకులు. పెద్దల పని ఆత్మీయము, పరిచారకుల పని భౌతికము అని చెప్పబడింది; అయితే వారి పనులు ఈ విధంగా పరిమితి చేయబడిలేవు. పెద్దలకు ఆర్థిక సంబంధమైన సంగతులతో యేమీ పని లేదని మనం చెప్పజాలము; ఏలయనగా అపొ.కా. 11:29,30లో యెరూషలేములో యున్న పెద్దలకు పౌలు బర్నబాల చేత సహాయము పంపించుట మనము చూడగలము. అట్లే పరిచారకులు కేవలము భౌతిక పనులకే పరిమితి చేయబడిరని మనము చెప్పజాలము; ఏలయనగా యెరూషలేములో ఏర్పరచుకొనబడిన యేడుగురిలో స్తెఫను, ఫిలిప్పు బహు ధైర్యముగను శక్తివంతముగను సువార్త బోధించినట్లు చూడగలము.

3. ఈ పని చేయడానికి ఏర్పరచుకొనబడిన వారికి ఈ దిగువ అర్హతలు తప్పక యుండాలి: 1) మంచి పేరు పొందినవారు 2) ఆత్మతో నిండుకొనినవారు 3) జ్ఞానముతో నిండుకొనిన వారు (అపొ.కా. 6:3); 4) మాన్యులై యుండాలి 5) ద్విమనస్కులు కాకూడదు 6) మిగుల మద్యపానాసక్తులు కాకూడదు 7) దుర్లాభము నపేక్షించువారు కాకూడదు. 8) విశ్వాస మర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండాలి 9) వారు మొదట పరీక్షింపబడాలి 10) అనింద్యులై యుండాలి 11) అట్లే పరిచర్య చేయువారి భార్యలును మాన్యులై కొండెములు చెప్పనివారును, మితానుభవము గలవారును, అన్ని విషయములలో నమ్మకమైన వారునై యుండాలి 12) పరిచారకులు ఏకపత్నీ పురుషులై యుండి 13) తమ పిల్లలను యింటివారిని బాగుగా ఏలువారునై యుండాలి (1 తిమో. 3:8-13).

సంఘ నిర్మాణము ప్రాముఖ్యమైనది, గాని దైవిక సంకల్పము అపాయముగా పాడుచేయబడినది. దేవుని యేర్పాటును అభివృద్ధి చేయదల

చిన మానవుని ప్రతి ప్రయత్నము విశ్వాస భ్రష్టత్వానికి, పాది పద్ధతికి దారి తీసింది.

—లీరోయ్ బ్రౌన్లో.

# దర్శనములు

## (Visions)

అంత్యదినములలో మీ యౌవనులకు దర్శనములు కలుగునని పరిశుద్ధుడైన యోవేలు చెప్పిన మాటయొక్క నెరవేర్పు దాని ఆరంభము అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో చూచుచున్నాము.

నిజమునకు యోవేలు అప్పటికి ఎనిమిదివందల సంవత్సరములకు పూర్వము ఆ సంగతి చెప్పెను.

అది స్పష్టముగా జనములమధ్య నిరూపింపబడెను.

యోవేలు ఆ సంగతిని ప్రవచనరూపమున చెప్పక మునుపు నరులకు దర్శనములు కలుగుటలేదా?

అవును అనేక విషయములు దేవుడు దర్శనములద్వారా తన ప్రజలగు ఇశ్రాయేలీయులతో మాటలాడెను. దేవుడు అప్పటిలో ఒక ప్రత్యేకమైన జనములతో దర్శనమిచ్చి మాటలాడుచుండెను. అయితే యోవేలుద్వారా బయలుపర్చబడిన విషయములోగల ప్రత్యేకత ఏమనగా, యూదులని, అన్యజనులని, సమరయులని భేదము లేకుండ మనుష్యులందరిపై ఆత్మను కుమ్మరించి, దర్శనములు, కలలు, వివిధ వరములు ఇచ్చి ఒక నూతన నియమములో మనుష్యులను నడిపింతునని తెలుపబడెను.

దేవునియొక్క ఈ నిర్ణయము అపొస్తలుల కార్యము రెండవ అధ్యాయముతో ఆరంభమాయెను.

1. సౌలుకు దర్శనము కలిగెను. అననీయకు దర్శనము కలిగెను ఈ ఇరువురి దర్శనము ఒకే సత్యమును నిరూపించెను.

పరస్పర విరోధిభావముగల సౌలు, అననీయలు పొందిన దర్శ నము ఒక్క నామములోనికి ఒక్క విశ్వాసమునందు నడిపించెను (అ.కా. 9:3-18).

2. అన్యజనుడైన కొర్నేలికి దర్శనము కలిగెను.

యూద మతమును విడిచి క్రీస్తు మార్గమందున్న పేతురుకు దర్శ నము కలిగెను.

వీరిరువురి దర్శనము ఒకే ఒకనిజ సత్యమును బయలుపరచెను. నిజానికి వీరిరువురు గొప్ప జాతి, మతబేధములుగల వర్గీయులు, అయి ననూ దైవదర్శన ప్రభావముచే ఒక్క విశ్వాసము, ఒక్క నామము నందు, ఒక్క శరీరముగా చేయబడిరి (అ.కా. 10:3-16). యూదుల ధర్మశాస్త్ర ప్రకారము గలిలయ రాష్ట్రమునుండి ప్రవక్తలు ఎన్నుకొనబడరు, అయితే అంత్యదినములందు బయలుపర్చబడిన దర్శన ప్రభావము, ఆత్మ నడిపింపును గలిలయులే ఎక్కువగా పొందిరి; పేతురు, యోహాను మొదలైన క్రీస్తు శిష్యులు.

యేసుక్రీస్తు అపొస్తలులకును, క్రీస్తునందున్న ప్రవక్తలకును, అనేక దర్శనములు, ప్రత్యక్షతలుద్వారా పరిశుద్ధాత్మ వారికి సర్వ సత్యమును బయలుపరచెను. మరియూ వివిధములైన పరిశుద్ధాత్మ వర ములను వారికి అనుగ్రహించి, దేవుని వాక్యమును స్థిరపరచి, మనకు దృఢపరచెను (హెబ్రీ 2:3-4). క్రీస్తు శరీరధారిగా ఉన్నపుడు అపొస్త లులకు చెప్పిన సంగతులను, క్రీస్తు ఆరోహణుడైన పిమ్మట పరిశుద్ధాత్మ అపొస్తలులకు జ్ఞాపకము చేయుచూ వచ్చెను.

పరిశుద్ధాత్మవలన బోధింపబడిన, జ్ఞాపకము చేయబడిన సర్వ సత్యమును, అపొస్తలులు సంఘములను కట్టుచూ, సంఘములకు బోధించుచూ స్థిరపరచుచుండిరి.

అపొస్తలులు సంఘములకు బోధించిన విషయములను మరలా సంఘములకు ఎవరు జ్ఞాపకము చేయుదురు? పరిశుద్ధాత్మ కాదు. అపొస్తలులతో కలసి క్రీస్తు సువార్తపనిలో సహకారులుగా ఉన్న తిమోతి మొదలగువారు (1 కొరిం 4:17. అపొ.కా. 19:22).

తరుచు అపొస్తలులు కూడా మరలా వెళ్ళి సంఘములకు పదే పదే జ్ఞాపకముచేయుచూ ఉండిరి (2 పేతు 1:12).

అయితే అపొస్తలులును తమ సమకాలికులగు పరిచారకులును చనిపోయిన తరువాత ఎవరు సర్వసత్యమును సంఘములకు మాటి మాటికి జ్ఞాపకము చేయుచుండును? పరిశుద్ధాత్మ కాదు.

పరిశుద్ధాత్మ నేర్పిన సర్వసత్యమును అపొస్తలులు, మరియూ చూచినవారు, సంఘము నిత్యమూ వాటిని జ్ఞాపకము చేసికొనునట్లు గ్రంథముగా వ్రాసిరి (2 పేతు 1:12-21, 3:1-2, రోమా 15:15-16, యూదా: 17-18).

యోవేలు ప్రవచన ప్రకారము దర్శనములు, కలలు, ప్రత్యక్షతలు, ఆత్మ వరములుద్వారా సంపూర్ణమైయున్న దేవుని చిత్తము బయలుపర్చబడి, గ్రంథముగా వ్రాయబడి, సంఘము సర్వసత్యము తెలుసుకొని లోకమునకు నిత్యము ప్రకటించు నిమిత్తము ఇవ్వబడెను. అదియే నేడు మనము క్రొత్త నిబంధన అని పిలుచుచున్న క్రీస్తు వాక్యము.

దైవజనుడు అన్నివిషయములలోను సంపూర్ణముగా సిద్ధపడియుండుటకు వ్రాయబడిన లేఖనము క్రొత్త నిబంధన (2 తిమో 3:14-17, 2 థెస్స 2:15, 2 కొరిం 1:13).

మానవుని అన్ని సమస్యలలోను కావలసిన, లేక తెలిసికొనవలసిన విషయములు మర్మములు అన్నియూ లేఖనములనుండి తెలిసికొనవలయునే గాని దర్శనముద్వారా పొందవలసిన విధము ఏమాత్రమును లేదు.

సర్వసత్యము పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడెను (యూదా 3:3).

ఈ దినములలో కొందరు నాకు వెలుగు కనబడెను, సిలువ దర్శనము కలిగెను, క్రీస్తును దర్శనములో చూచితిని అని సాక్ష్యము లిత్తురు. కేవలము వారు భ్రమచెంది అబద్ధ సాక్ష్యములిచ్చుచున్నారే గాని అది ఎంతమాత్రము నిజము కాదు.

క్రీస్తు సమాధినుండి లేచిన పిమ్మట అనేకులైనవారికి కనబడెను. దర్శనరూపములోను ప్రత్యక్షముగాను పునరుత్థానుడైన క్రీస్తును వారు చూచిరి. ఆలాగు చూచినవారిలో అపో. పౌలు కడపటివాడు, అనగా అందరికి కడపట పౌలుకు క్రీస్తు కనబడెను, దర్శనమిచ్చెను.

క్రీస్తు దర్శనము పొందినవారిలో పౌలు కడపటివాడైనందున ఆ తరువాత మరొకరు నాకు క్రీస్తు దర్శనములో కనబడెనని చెప్పిన ప్పుడు పౌలు చెప్పినది అబద్ధమగును, అపుడు లేఖనమే నమ్మకూడని దగును (2 కొరిం 1:18-19).

దర్శనము పొందిన యూదులు అన్యజనులు, దర్శనమువలన ఏకత్వముపొంది ఒక్క శరీరమందు ఒక్క విశ్వాసముతో ఎట్లు నడిపింపబడిరో పై భాగమందు తెలిసికొంటిమి.

అయితే ఈ దినములందు క్రీస్తు దర్శనముద్వారా నన్ను ప్రత్యేకపరచి తన సేవలో తన ఆత్మవలన నడిపించుచున్నాడని చెప్పు కొనుచూ ఆయా సంఘములను, సంస్థలను స్థాపించుచూ నడిపించు చున్న కొందరిలో ఉన్నది ఏకత్వమో, భిన్నత్వమో, ఈ దిగువ చూచెదము:

1. ఎలెన్ వైటమ్మగారు 2000 దర్శనములు పొంది పరలోక ములోనికి పలుసార్లు వెళ్లి క్రీస్తుతో పలుసార్లు మాటలాడితినని

చెప్పుచూ క్రైస్తవులు ఆరాధనకు కూడుకొను దినము శనివారమే గాని ఆదివారం కాదని చెప్పెను. ఇంకనూ వివిధ సిద్ధాంతములను బోధించెను.

2. బ్రదరు భక్తసింగ్‌గార్కి క్రీస్తు పలుసార్లు దర్శనమిచ్చి ఏమిషను, సంఘములో కలవక ప్రత్యేకముగా ఉండి సేవచేయుటయు ఆరాధన దినము ఆదివారమే సంఘమునకు ఒక ప్రత్యేకమైన పేరువద్దు.

3. పెంతెకొస్తు, ఇండియా పెంతెకొస్తు, సిలోను పెంతెకొస్తు మన్నా పెంతెకొస్తు, యేసు నామము, సంపూర్ణ సువార్త సంఘము, బైబిలు మిషను మొదలైన సంస్థాపకులంతా క్రీస్తు దర్శనమిచ్చి ఈ సంఘమును స్థాపించమని ఈ సిద్ధాంతమును అనుసరించి బోధించమని పరిశుద్ధాత్మ అను దినము మమ్మను నడిపించుచున్నాడంటూ చెప్పుకొంటున్నారు.

విచిత్రమేమంటే తమ సంఘానికున్న పేరులో గాని, పరిశుద్ధాత్మ నడిపింపంటూ ఆచరించే సిద్ధాంతములోగాని అనేక పద్ధతులతో ఒకరితో నొకరు పొసగక, ఒకరికి ఒకరు, మీరు చెప్పేది అబద్ధమంటుంటే మీ బోధే అబద్ధమంటు పోటీగా తమ సంఘములను కట్టుచూయున్నారు. అపొస్తలులు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్త పరలోకపు దూత చెప్పినను వాడు శాపగ్రస్తుడు (గల 1:8-9)

మరియు అట్టివారు రక్షింపబడిన విధము విచిత్రంగా విభ్రాంతి పరచుచూ చెప్పుదురు : "దర్శనములో సిలువ కనబడెను. నా కుమారుడా నీ పాపములు క్షమించబడినవని స్వరము వినబడెను":

"నా చుట్టూ నా గదంతా వెలుగు కనబడి, నీ రోగము, పాపము పోయెను. నా సేవచేయుమని స్వరము వినబడెను. వెంటనే రక్షణానందము కలిగెను."

ఇట్లు చెప్పే సాక్ష్యాలన్ని అపవాది తంత్రమనియూ సాతాను మోసమనియూ గ్రహించండి.

ఏలయనగా పరిశుద్ధాత్మ అపొస్తలుల చే ఒక్కమారైననూ క్రీస్తు దర్శనము ద్వారా స్వరము వినిపించి పాపిని రక్షించునని గ్రంథమందు వ్రాయించలేదు. దర్శనమిచ్చి రోగిని స్వస్థపర్చుననియు లేదు.

చూడక నమ్మినవారు ధన్యులు అని క్రీస్తు చెప్పెను. క్రీస్తును కన్నులారా చూడకుండ ఆయనను ప్రేమించి విశ్వసించి నందున విశ్వాసమునకు విధేయులై నందున రక్షణ పొంది ఆనందించుట దేవుని చిత్తము (యోహా 20:28-29, 1 పేతు 1:8-9).

వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును అని లేఖనము చెప్పుచున్నది (రోమా 10:17).

విశ్వసించిన వారు మారుమనస్సు పొంది పాపక్షమాపణకొరకు బాప్తిస్మము పొందవలెను (అ. కా. 2 : 38). పాపములు కడుగబడు నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (అ. కా. 22 : 16). బాప్తిస్మ మిప్పుడు మిమ్మును రక్షించుచున్నది (1 పేతు 3:21).

లేఖనమిట్లు పలుకుచుండగా లేఖనమునకు విరోధముగా క్రీస్తు దర్శనము ద్వారా రక్షించుచున్నా డనుట ఎంత అబద్ధము? మోసపోవద్దు, వాక్యాన్ని నమ్మండి. —పాల్ గూటం, గొల్లవిల్లి

---

## క్రైస్తవ శిష్యత్వము
## *(Christian Discipleship)*
(మత్తయి 16:21-24).

"ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల, తన్ను తాను ఉపేక్షించుకొని తను సిలువనెత్తుకొని నన్ను వెంబడింపవలెనని" యేసుక్రీస్తు తన్ను వెంబడించువారిని చూచి చెప్పెను. అనేకులు ఆయనను వెంబడింపగోరుచుండగా, ఆయన శిష్యులుగా యుండుటకు వారేమి చేయాలో యేసు వివరించాడు. యేసుక్రీస్తు సంపూర్ణాధికారమునకు

లోబడి, ఆయనను దేవుని కుమారునిగాను పరమ గురువుగాను ఎరి ఆయనయొద్ద నేర్చుకొని యితరులకు బోధించుట క్రైస్తవ శిష్యత్వమగును.

నా కాడి ఎత్తుకొని, నాయొద్ద నేర్చుకొనుడి యని యేసు చెప్పాడు (మత్తయి 11:28, 29). ఆయన సత్యవంతుడును, దేవుని యొద్దనుండి వచ్చిన బోధకుడు (మత్త 22:16; యోహాను 3:2). ఆయన పిలుపునకు లోబడి, ఆయనయొద్ద నేర్చుకొని దాని నవలంబించు వాడు క్రీస్తు శిష్యుడు.

## I శిష్యత్వముయొక్క సవాలు

“బహుజన సమూహములు ఆయనతో కూడ వెళ్లుచున్నప్పుడు, ఆయన వారి తట్టుతిరిగి...ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపని యెడల వాడు నా శిష్యుడు కానేరడు” అని చెప్పెను (లూకా 14:25-27).

క్రీస్తును వెంబడించుటకు ఎవడైనను రావచ్చును. అతడు తన తట తానే ఈ పిలుపునకు లోబడి తన్నుతాను ఉపేక్షించుకొని ఆయనను వెంబడింప నిశ్చయించుకొనవలెను.

1. యేసు గలిలయ సముద్రతీరమున నడుచుచుండగా, పేతు రనబడిన సీమోను, అతని సహోదరుడైన అంద్రెయ సముద్రములో వలలు వేయుట చూచెను. వారు జాలరులు. ఆయన “నా వెంబడి రండి. నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులుగా చేతునని వారితో చెప్పెను. వెంటనే వారు తమ ‘వలలు’ విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి (మత్త 4:19-22).

2. ఆయన అక్కడ నుండి వెళ్లి జెబెదయి కుమారుడైన యాకోబు అతని సహోదరుడైన యోహాను తమ తండ్రియైన జెబెదయి యొద్ద దోనెలో తమ వలలు బాగుచేసికొనుచుండగా వారిని పిలిచెను

వెంటనే వారు 'తమ దోనెను' తమ 'తండ్రిని' విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి.

3. యేసు సుంకపుమెట్టునొద్ద కూర్చొని యున్న మత్తయి అను ఒక మనుష్యుని చూచి, నన్ను వెంబడించుమని అతనితో చెప్పగా, అతడు లేచి ఆయనను వెంబడించెను. దేవుని కుమారుడైన క్రీస్తు పిలుపునకు లోబడి వెంటనే వారు సమస్తమును విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి.

## క్రీస్తు పిలుపుకు లోబడాలి

1. "వారు మార్గమున వెళ్ళుచుండగా ఒకడు — నీవెక్కడికి వెళ్ళినను నీ వెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను. అందుకు యేసు నక్కలకు బొరియలును ఆకాశ పక్షులకు నివాసములును కలవు గాని మనుష్య కుమారునికి తల వాల్చుకొనుటకైనను స్థలము లేదని చెప్పెను" (లూకా 9:57-61; మత్తయి 8:19). ఇతడు క్రీస్తు పిలిచే వరకు కనిపెట్టలేదు గాని తానే వచ్చి క్రీస్తు ఎక్కడికి వెళ్ళినను ఆయన వెంట వచ్చెదననెను. అయితే ఆయనను వెంబడించుట కష్టతరమైనదని గ్రహింపులేనివాడు.

2. "ఆయన మరియొకనితో నా వెంట రమ్మని చెప్పెను. అతడు నేను వెళ్ళి మొదట నా తండ్రిని పాతిపెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవి చేసెను. అందుకాయన మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము. నీవు వెళ్ళి దేవుని రాజ్యమును ప్రకటింపుమని వానితో చెప్పెను" (లూకా 9:59,60). క్రీస్తు పిలుపుకు లోబడుట అన్నిటికంటె ప్రాధాన్యమైనది.

3. "మరియొకడు ప్రభువా, నీవెంట వచ్చెదను గాని నా యింట నున్న వారి యొద్ద సెలవు తీసికొని వచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా, యేసు — నాగటి మీద చెయ్యిపెట్టి వెనుకకు తట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు

పాత్రుడు కాడని వానితో చెప్పెను" (లూకా 9:61, 62). ఇతః తన చిత్తాను గుణ్యముగా క్రీస్తును వెంబడింప గోరాడు గాని క్రీస్తు అందుకు అంగీకరించలేదు. క్రీస్తు శిష్యుడు కాగోరువాడు సమస్తా పరిత్యజించి ఆయనను వెంబడించాలి (లూకా 14:25-33).

## II శిష్యత్వము యొక్క షరతు

యావనస్థుడైన ఒక అధికారి నిత్య జీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయన నడిగి నప్పుడు, "నీకొకటి కొదువగా యున్నది. నీకు కలిగినవన్నియు అమ్మి బీదలకిమ్ము. అప్పుడు పరలోక మందు నీకు ధనము కలుగును. నీవు వచ్చి నన్ను వెంబడించుమని అతనితో చెప్పెను". అతడు మిక్కిలి ధనవంతుడు గనుక ఈ మాటవిని ముఖము చిన్నబుచ్చుకొని దుఃఖపడుచు వెళ్ళిపోయెను (మత్త 19:16-21; మార్కు 10:17-22; లూకా 18:18-22), క్రీస్తును వెంబడించు వాడు తన పాత బ్రతుకు నుండి విడుదల పొందాలి.

"నన్ను వెంబడించుము". నేను లోకమునకు వెలుగై యున్నాను. నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలవాడై యుండును. మీరు లోకమునకు వెలుగై యున్నారని యేసు చెప్పెను. క్రీస్తును వెంబడించుట అనగా :

- క్రీస్తు యేసుకు కలిగిన మనస్సును కలిగి యుండుట. (ఫిలిప్పీ 2:5).
- శిష్యుడు తన బోధకుని వలెను, దాసుడు తన యజమానివలెను ఉండిన చాలును. యథాగురు తథా శిష్య (మత్త 10:25).
- నేను క్రీస్తును పోలి నడుచుకొన్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి యని పౌలు చెప్పాడు (1 కొరింథీ 11:1).

యేసు సిలువ వేయబడక ముందు రాత్రి ఆయన తన శిష్యుల పాదములు కడిగి తువాలుతో తుడిచెను (యోహాను 13:4-11). లోకములో శిష్యులు గురువుల పాదములు కడుగుట ఆచారము. గాని

మన పరమ గురునైన క్రీస్తయితే శిష్యుల పాదములు కడిగి దేవుని ప్రేమను సాక్షాత్తుగా బయలుపరచెను. "నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితినని" ఆయన చెప్పెను (యోహాను 13:14,15). "ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసిన యెడల మీరు ధన్యులగుదురు" (యోహాను 13:17). "క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి మీరు తన అడుగు జాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను" (1 పేతురు 2:21). ఆయనవలె జీవించుట ఆయన శిష్యుని పనియై యున్నది. (సశేషము)

— P. ప్రకాశం, హైదరాబాదు.

---

# తప్పే తప్పే

## *(Wrong is Always Wrong)*

నైతిక వర్తనము దినదినము పతనమగుచున్న ఈ రోజులలో అక్రమ ప్రవర్తనను గూర్చి అపవాది అనేక సాకులు కల్పించుచున్నాడు.

నీవు పట్టుబడక పోయినను, తప్పు తప్పే. "యెహోవా కన్నులు ప్రతి స్థలము మీద ఉండును, చెడ్డవారిని మంచివారిని అవి చూచుచుండును" (సామె 15:3). నీవు చేసింది మంచి కొరకైనను, తప్పు తప్పే. "ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహా 3:4).

ఇతరులు నీకంటె చెడ్డవాటిని చేయుచున్నను, తప్పు తప్పే. ఇతరుల పాపముతో నీ పాపాన్ని పోల్చుకొంటూ నరకానికి వెళ్ళడం ఘోరం. "మూర్ఖుని యోచన పాపమని" తెలిసికో (సామె 24:9). నీ మనస్సాక్షి గద్దింపకున్నను, తప్పు తప్పే. మనస్సాక్షి సరియైన మార్గదర్శి కాదు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును (గల 6:7). అందరు అంగీకరించినను, తప్పు తప్పే. "దుష్కార్యము జరిగించుటకై సమూహమును వెంబడింపరాదు" (నిర్గ 23:2). "సమస్తమును పరీ

క్షించి మేలైన దానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడునకు దూరముగా ఉండుడి" (1 థెస్స 5:21, 22). రైటుగా చేసే తప్పు యేమీ లేదని గుర్తుంచుకో.

## ఈ యేసు ఎవరు?

## *(Who is This Jesus ?)*

యేసు రాబోవుచున్నాడని పాతనిబంధన మనకు చెప్పుచున్నది. యేసు వచ్చాడని సువార్తలు బోధించుచున్నవి. యేసు మరల రాబోవుచున్నాడని మిగతా క్రొత్త నిబంధన అంతా చెప్పుచున్నది. ఈ యేసు ఎవరో మనం సరిగ తెలిసికొను నిమిత్తం యెషయా 9:6ను గమనిద్దాం: "ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్య భారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును".

### ఆలోచన కర్త

పై వాక్య భాగములో యేసు ఆశ్చర్యకరుడైన ఆలోచనకర్తయని పిలువబడ్డాడు. సొలొమోను జ్ఞానము వినుటకు షేబా దేశపు రాణి బహుదూరము నుండి వచ్చెను. సొలొమోను 3000 సామెతలు చెప్పాడు, వెయ్యిన్నియయిదు కీర్తనలు రచించాడు (1 రాజులు 4:32). గాని యేసు సొలొమోను కంటే గొప్పవాడు (మత్తయి 12:42).

యేసు తన జ్ఞానాన్ని నీకియ్య గలడు. "మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవునిని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింప బడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయ చేయువాడు" (యాకోబు 1:5). "అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతి వాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును" (మత్త 7:7,8). ప్రార్థన ద్వారాను, లేఖనముల పఠనము

ద్వారాను ఆశ్చర్యకరుడైన ఆలోచన కర్తయగు యేసు క్రీస్తు నిన్ను నడిపించును.

## బలవంతుడైన దేవుడు

బేత్లెహేములో శిశువుగా జన్మించినప్పుడే యేసు ఆరంభించ లేదు. ఆయన అంతకు ముందునుండే యుండెను. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద యుండెను, వాక్యము దేవుడై యుండెను ... ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను ... ఆ వాక్యము శరీర ధారియై కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:1,4,17). మానవుల మధ్య నివసింప వచ్చిన దేవుడు యేసుక్రీస్తు. ఆయనకు ప్రకృతి మీద శక్తి యుండెను (యోహాను 2:1-11; 6:15-21; మత్త 8:23-27). రోగములపై ఆయన శక్తి కలిగి యుండెను (మత్త 9:27-31; లూకా 5:12-14; మార్కు 7:31-37). అపవిత్రాత్మలు, దయ్యములపై యేసు శక్తి కలిగి యుండెను (మార్కు 1:32-34,39; మత్త 4:24). చనిపోయిన వారిని లేపుట ద్వారా యేసు మరణముపై తన శక్తిని నిరూపించెను (లూకా 7:11-18; 8:40-42, 49-56; యోహాను 11). ఆయన తానే మృతులలో నుండి లేచుట ద్వారా మరింత ఘనముగా మరణముపై తన శక్తిని నిరూపించెను (మత్తయి 28; మార్కు 16; లూకా 24; యోహాను 20). ఆయన మరల వచ్చినప్పుడు మానవులందరిని లేపుటకు వాగ్దానం చేశాడు (1 కొరింథీ 15; 1 థెస్స 4:13-18; యోహా 5:28, 29).

## నిత్యుడగు తండ్రి

యెషయా 9లో యేసు తండ్రియని పిలువబడ్డాడు. ఇక్కడ విని యోగింపబడిన తండ్రియను పదానికి సంరక్షించువాడు, పోషించువాడు అని యర్థం. యోబు పేదలకు సహాయార్థంగా తన సంపదను వినియో

గించాడు గనుక అతడు "దరిద్రులకు తండ్రి" యని పిలువబడ్డాడు (యోబు 29:16). యోసేపు ఫరోకు తండ్రి యనబడ్డాడు (ఆది 45:8). యేసు మనలను ప్రేమించుచున్నాడు. తండ్రి తన బిడ్డల కెట్లు చేయునో అట్లే యేసు మనలను పోషించుచున్నాడు, సంరక్షించుచున్నాడు. "తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును" (కీర్త 103:13).

## సమాధానకర్తయగు అధిపతి

యేసు జనన వర్తమానాన్ని ప్రకటించిన దూతలు "సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగుగాక యని దేవునికి స్తోత్రము చేయు చుండెను" (లూకా 2:14). యేసు మానవుల మధ్యను, దేవునితోను సమాధానము ననుగ్రహించు చున్నాడు. "కాబట్టి విశ్వాస మూలమున మనము నీతి మంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందము" (రోమా 5:1). మనము మన ప్రభువైన దేవుని పూర్ణ హృదయముతోను, పూర్ణ మనస్సుతోను, పూర్ణ శక్తితోను, పూర్ణ వివేకముతోను ప్రేమించినప్పుడు మనకు గొప్ప సమాధానము లభించును (లూకా 10:27).

ఈ యేసు ఎవరు? మనకు జ్ఞానము నిచ్చు ఆశ్చర్య కరుడైన ఆలోచన కర్త, పాప క్షమాపణను నిత్య జీవాన్ని యిచ్చు బలవంతుడైన దేవుడు, మనలను ప్రేమించి సంరక్షించి పోషించు నిత్యుడగు తండ్రి. యేసు మానవుల మధ్యను దేవునితోను సమాధాన కర్తయగు అధిపతి. ఈ గొప్ప దేవుని సేవించి ఆరాధించుట మన విధి.

— మార్క్ బర్డ్.

---

ముఖ్య గమనిక: మావద్ద కీర్తనల పుస్తకముల స్టాకు అయిపోయినది. గనుక కీర్తనల పుస్తకముల కొరకు దయచేసి డబ్బు పంపవద్దు.

మీకొక మంచి తరుణం !

## 1986 జనవరి 23, 24, 25 తేదీలలో

## గొప్ప బైబిలు వాక్యోపదేశ కూటములు

# విశాఖపట్టణంలో

ఏర్పాటు చేయబడుచున్నవి.

అది క్రీస్తు సంఘస్థులకు ఒక గొప్ప సహవాస సమయం. భారతీయ సోదరులు, అమెరికా సోదరులు గొప్ప బైబిలు అంశములను బోధించుదురు. ఆ కూటములకు హాజరగుటకు ఇప్పటినుండీ సిద్ధపడండి.

క్రీస్తు సంఘముల బోధకులు, నాయకులు, సభ్యులు తప్పక హాజరై అందు పాల్గొన మనవి.

ఈ కూటములను జయప్రదం చేయుదము రండి!!

—JIM TROTTER
ELDER
Raytown Church of Christ

Here is an opportunity for YOU

To Attend one of

**THE GREATEST LECTURESHIPS**

ever planned in India !

**1986 January 23, 24 & 25**

at

# Visakhapatnam

It is going to be a great time of Fellowship. Great Bible Themes with great preachers, both Indian and American are being planned.

## MAKE PLANS NOW TO ATTEND

Every preacher, leader and member of the Church is invited to attend and participate.

LET US TRULY MAKE IT A GRAND SUCCESS ! !

—JIM TROTTER
ELDER
Raytown Church of Christ

# జ్ఞానులు

(మత్తయి 2:1-12)

యేసుక్రీస్తు మనుష్య కుమారునిగా కన్యయైన మరియ గర్భము నందు ఈ లోకములో జన్మించెనను విషయము నిస్సందేహము. నిర్వివాదాంశము. అయినప్పటికిని ఆయన జనన తేదీ బైబిల్ గ్రంథమునందెచ్చటను నిర్దిష్టముగ వ్రాయబడ లేదు. అనేక ప్రొటెస్టెంటు సంఘములు, రోమన్ కేథలిక్కులు కూడా గ్రిగోరియన్ కేలండర్ (Gregorian Calendar) ననుసరించి డిశంబరు 25నే క్రీస్తు జనన దినముగ ఆరాధించుచున్నారు. గ్రీక్ ఆర్తడాక్స్ వారు (The Greek Orthodox) జులియన్ కేలెండర్ (Julian Calendar) ననుసరించి జనవరి 7న, ఆర్మేనియన్లు (The Armenians) జనవరి 19న ఆ జలియన్ కేలండర్ ననుసరించియే క్రీస్తు జనన దినము నాచరింతురు. అయితే సంవత్సరాని కొకసారి గాక రక్షకుడైన యేసు దినదినమూ మన హృదయాల్లో పుట్టినఅది మేలు.

రెండు వేల సంవత్సరముల క్రిందట బాలుడైన యేసును ఆరాధించుటకు వచ్చిన జ్ఞానులను గూర్చిన కొన్ని విషయాలు :

బాలయేసును ఆరాధించుటకు వచ్చిన జ్ఞానుల సంఖ్య నూతన నిబంధన గ్రంథములో యెచ్చటను వ్రాయబడి యుండలేదు.

i) వారి ప్రవర్తననుబట్టి యేసును వెదకుట జ్ఞానమునకు మూలమని తెలియుచున్నది. యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానమునకు మూలము (సామెతలు 9:10).

ii) రక్షకుడైన యేసును వెదకుచూ వచ్చినందున జ్ఞానులని పిలువబడిరి. వారు తూర్పు దిక్కున ఆయన నక్షత్రమును చూడగనే సందేహించక, సమయమును పోనీయక, నిర్లక్ష్యముచేయక రక్షకుడైన యేసునొద్దకు చేరుటకు యెంతో శ్రమపడి, బహుదూర ప్రయాణము చేసిరి. శ్రమను భరించి యేసునొద్దకు చేరిరి. కనుకనే దేవుని వాక్యము వారిని జ్ఞానులని చెప్పుచున్నది.

**iii)** యేసును ఆరాధించుటకు వెళ్ళినవారు తమ్మునుతా తగ్గించుకొని సాత్వికముతో ఆయన యొద్దకు చేరిరి. కనుక నే దే వాక్యము వారిని జ్ఞానులని పిలుచుచున్నది.

**iv)** తమ్మునుతాము వెచ్చించి ప్రభువును సంపాదించుట దీక్ష కలిగినవారైరి. రక్షకుని సంపాదించుటలోను, క్రీస్తును వెదకు లోను వారు సిగ్గుపడక ముందుకుసాగి వెళ్ళిరి. అందువలననే దే వాక్యము వారిని జ్ఞానులనుచున్నది.

**v)** జ్ఞానులయితే వారు బయలుదేరిన నాటినుండి యేసును క గొనువరకు వెనుక తట్టు చూడనేలేదు. అందువలననే దేవుని దృష్టి వారు జ్ఞానులైరి.

నాగటిమీద చెయ్యిపెట్టి వెనుకతట్టు చూచువాడెవడును దేవ రాజ్యమునకు పాత్రుడు కాడు (లూకా 9:62).

నీవు యేసును వెదకినయెడల నీవున్నూ జ్ఞానివి కాగలవు.

—జెస్సీ జేసన్, కాకినా

---

From
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

No.

To

..............................
..............................
..............................
..............................